జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం | 6 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 9

## మహిళా పోలీస్ స్టేషన్ ని సందర్శించిన ప్రొబేషనరీ ఐపీఎస్




2లో...



# కృషి విజ్ఞాన కేంద్రంలో ఘనంగా ప్రపంచ నేలల దినోత్సవం

ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు ప్రారంభోత్సవం

గ్రామ నవ నిర్మాణ సమితి స్వర్ణోత్సవాలు

ముఖ్య అతిథి తెలంగాణ వ్యవసాయ కమిషన్ చైర్మన్

తెలంగాణ వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి కి స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

**జమ్మికుంట, డిసెంబరు 05, ప్రజాజ్యోతి :**

జమ్మికుంట పట్టణంలోని ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రం లో గ్రామ నవ నిర్మాణ సమితి స్వర్ణోత్త్వవాల లో భాగంగా గురువారం ప్రపంచ నేలల దినోత్సవం, ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు ప్రారంభోత్సవం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి హాజరుకాగా ఘనంగా స్వాగతం పలికారు..ఈ సందర్భంగా ముఖ్య అతిథి కోదండరెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమ సంఘాలు మరియు ప్రకృతి వ్యవసాయం, యాంత్రీకరణ వ్యవసాయ రంగం లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. రైతులు అందరూ సమీష్టిగా ఐక్యం తో ఒక్కటై ఈ ప్రకృతి వ్యవసాయం ను కనుమరుగవకుండా వుండేలా

మిగతా 2లో...

## డబుల్ బెడ్ రూమ్ లలో మౌలిక వసతులు త్వరగా పూర్తి చేయాలి

### అధికారులు ప్రతిరోజు పరిశీలించాలి

### జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**జగిత్యాల బ్యూరో డిసెంబర్ 05 ప్రజా జ్యోతి:**

నూక పెల్లి వద్ద నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారునూకపల్లి డబల్ బెడ్ రూమ్ లలో జరుగుతున్న మౌళిఖ సదుపాయముల పనులను గురువారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు . జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని నూకపల్లి డబుల్ బెడ్రూంలో నిర్మించిన (4560) గృహములలో 32 కోట్లతో జరుగుచున్న మౌలిక వసతుల పనులు మురికి కాలువలు, సెప్టిక్ ట్యాంకులు, సీవరేజ్ లైన్లు నీటి సరఫరా, విద్యుత్చక్తి పనులు పరిశీలించారు. పంచాయత్ రాజ్ డిపార్ట్మెంట్ ద్వారా జరుగుచున్న మురికి కాలువలు, సెప్టిక్ ట్యాంకులు, సీవరేజ్ లైన్ల నిర్మాణము వేగవంతం చేసి జనవరి

మిగతా 2లో...

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి




2లో...

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

పనులలో నాణ్యత లోపిస్తే చర్యలు

అధికారులు ప్రతిరోజు పరిశీలించాలి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో డిసెంబర్ 05 ప్రజా జ్యోతి:**

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ 43వ వార్డు లో 10లక్షలతో డ్రేయిన్ స్లాబ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్ ఎమ్మెల్యే మాట్లాడుతూ పోచమ్మ వాడ ,హనుమాన్ వాడ వ్యవసాయ ఆధారిత ప్రాంతం. రోడ్ల వెడల్పు నిమిత్తం డ్రైనేజీ స్లాబ్ ల నిర్మాణం..వార్డు కొన్ని సమస్యలు దృష్టికి వచ్చాయి. సీసీ రోడ్డు,డ్రైనేజీ

మిగతా 2లో...

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

### విద్యా కమిషన్ మెంబర్ ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 05, (ప్రజాజ్యోతి )**

ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ హాస్టల్లోని విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని విద్య కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వర రావు అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లాలోని పలు పాఠశాలలు, హాస్టళ్లను ఆయన సందర్శించారు. పిల్లలకు అందిస్తున్న అల్పాహారం, మధ్యాహ్న భోజనం, స్నాక్స్ ని పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలన్నారు. శుభ్రమైన మంచినీటిని అందుబాటులో ఉంచాలన్నారు. 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలని తెలిపారు. వంట పాత్రలను, వంట చేసే ప్రదేశాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పేర్కొన్నారు. బయట నుంచి వచ్చే ఆహారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ హాస్టల్ లోకి అనుమతించరాదని తెలిపారు. హాస్టల్లో వేడి నీరు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ అవసరమైన మేరకే ఆహార సరుకులకు ఇండెంట్ సమర్పించాలని విద్యాధికారులను ఆదేశించారు. శీతాకాలం నడుస్తున్నందున ఎక్కడైనా గీజర్లు పాడైతే వెంటనే మరమ్మతులు చేయించాలని పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని అన్నారు. హాస్టళ్లకు నాణ్యమైన సరుకులను ఎంపిక చేసామని, సరఫరాదారు నాసిరకం సరుకులు సప్లై చేస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి



(మొదటి పేజీ తరువాయి... )

పనులకు టెండర్ పూర్తి అయ్యింది అని తెలిపారు. గత ప్రభుత్వం లో చేసిన కాంట్రాక్టు బకాయిలు 5 కోట్లు ఈ ప్రభుత్వం లో చెల్లించడం జరిగింది అని అందువల్లనే మళ్ళీ పనులు జరుగుతున్నాయి అని అన్నారు. జిల్లా కేంద్రం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా. ముఖ్యమంత్రి సహకారం ఉందని, జగిత్యాల అభివృద్ధికి 100 కోట్ల తో అభివృద్ధి పనులకు భూమి ప్రతిపాదనలు పంపడం జరిగింది అన్నారు. గంజ్ నాలా పై స్లాబ్ నిర్మాణం ఆలస్యం స్థానిక ప్రజల సమస్య కొంత ఉందని, అధికారులు, ఛైర్మేన్ గారు పరిశీలన చేయాలి అన్నారు. ముఖ్యమంత్రి గారితో కల్సి జగిత్యాల ప్రాంత అభివృద్ది కృషి చేస్తా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కోట్ల లో సిఎం సహాయ నిధి చెక్కులను మంజూరు చేశాం అన్నారు. సిఎం సహాయ నిధి నిరుపేదల పాలిట వరం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, స్థానిక కౌన్సిలర్ ఫిర్దోస్ తరున్నం, AE శరన్,, కౌన్సిలర్లు, నాయకులు, యూత్ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పోలీస్ స్టేషన్ ని సందర్శించిన ప్రొబేషనరీ ఐపీఎస్

**కరీంనగర్ క్రైం, డిసెంబర్ 05, ప్రజాజ్యోతి,**

గురువారం మహిళా పోలీస్ స్టేషన్ ను, షీటీం కార్యాలయాన్ని ప్రొబేషనరీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి సందర్శించారు. స్టేషన్ లోని పలు విభాగాల పని తీరును తెలుసుకున్నారు. కేసుల నమోదు, కౌన్సిలింగ్, పలు రికార్డులను పరిశీలించారు. షీటీంల విధులు, వాటి పని తీరు, మహిళల భద్రత, ఆడవారిని వేధించే ఆకతాయిలను పట్టుకోవడం ,హాట్ స్పాట్ ల గుర్తింపు, మహిళల, విద్యార్థినుల భద్రతకు షీటీంలు నిర్వహించే అవగాహనా కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక సెయింట్ జాన్ పాఠశాలలో "షీ టీం" ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్నారు. కరీంనగర్ లోని స్థానికంగా గల షీ టీం ల హాట్ స్పాట్ లను క్షేత్ర స్థాయిలో తిరిగి పరిశీలించారు. ఈ కార్యక్రమం లో మహిళా పోలీసు స్టేషన్ షీటీం ఇన్స్పెక్టర్ శ్రీలతతో పాటు ఏఎస్సై విజయమణి ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ల లో మౌలిక వసతులు త్వరగా పూర్తి చేయాలి







(మొదటి పేజీ తరువాయి... )

మొదటి వారం వరకు పూర్తి చేయవలెనని నిర్దేశించినారు నీటి సరఫరా ప్రతి బ్లాకు నీటి వసతి ఏర్పాట్లు ఎలాంటి లీకేజీలు లేకుండా అన్ని మరమ్మత్తులు డిసెంబర్ 15 వరకు పూర్తిచేయవలెనని నిర్దేశించినారు. ప్యానెల్ బోర్డులు అన్ని విధములుగా పూర్తి (520) గృహములు డిసెంబర్ 15 వరకు పూర్తిచేయవలెనని ఆదేశించినారు. సెప్టిక్ ట్యాంకులు నిర్మాణంలో సీపేజ్ వాటర్ తీసివేస్తూ బ్యాలెన్స్ వాటర్ ట్యాంకులు పూర్తి చేయవలెనని ఈ ఈ పి ఆర్ ను ఆదేశించినారు ఇట్టి కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్, ఈ ఈ లు రెహమాన్, శేఖర్ రెడ్డి, డిప్యూటీ ఈ ఈ రాజేశ్వర్, మిళింద్, జలంధర్, తహశీల్దార్ రామ్మోహన్ రావు ఇతర అధికారులు పాల్గొన్నారు

## కృషి విజ్ఞాన కేంద్రంలో

# ఘనంగా ప్రపంచ నేలల దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి... )



కృషి చేయాలని తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలు కూడా దీనిలో భాగం అవాలని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ అనుబంధ శాఖకు అనువదించేలా మరియు ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు, రైతు సహకార సంఘాల రైతులు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వర్గం లో ముఖ్యమైన ప్రతినిధులుగా వుండి మీ యొక్క అమూల్యమైన, విలువైన సూచనలు ఇవ్వాలని కోరారు. నేల ఎన్నో రకాల సూక్ష్మజీవులకు ఆవాసాన్ని కల్పిస్తుంది. కానీ ప్రస్తుతం వ్యవసాయ రంగం పరంగా నేల తల్లిని కాపాడుకోవడం భవిష్యత్తూ తరాల వారికి సారవంతమైన నేలలను అందిచడం అందరి బాధ్యత అని తెలిపారు. ఆ దిశగా వెళ్ళల్లంటే రైతులు ప్రకృతి వ్యవసాయ వైపు మొగ్గు చూపాలని కోరారు. డాక్టర్ షేక్ ఎన్ మీరా, ATARI డైరక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ అభివృద్ధి మరియు రైతుల సంక్షేమం దేశానికి వన్నె తెచ్చే విధంగా కార్యాచరణ నిర్వహించాలో దృష్టి సాధించాలని కోరారు. అలాగే ఐక్య రాజ్య సమితి అనే సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం డిసెంబర్ 5 వ తేదిన జరుపుకునే ప్రపంచ నేలల దినోత్సవంలో భాగంగా ఈ సంవత్సరం మట్టి గణాంకాల సేకరణ, పర్యవేక్షణ, నిర్వహణ పై ధృష్టి పెట్టాలనే నేపథ్యం పై రైతులతో పాటు ప్రతి ఒక్కరికి నేల మరియు దాని యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కలిగి ఉండాలని కోరారు. అంతే కాకుండా రైతులకు ప్రకృతి వ్యవసాయం మీద అవగాహన రావడం కోసం దేశ వ్యాప్తంగా 731 కృషి విజ్ఞాన కేంద్రాలు మరియు 30000 కృషి సఖీలు ద్వారా శిక్షణ ఇచ్చే విధంగా 10000 జీవ వనరుల కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే పంట దిగుబడికి అతి ముఖ్యమైన సేంద్రియ కర్బన శాతం ప్రకృతి వ్యవసాయం ద్వారా పెరుగుతుందని తెలిపారు. ఇటువంటి గొప్ప ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రం లో మొట్ట మొదటి సారిగా జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా ప్రారంభించడం ఆనందదాయకం గా వుంది అని హర్షం వ్యక్తం చేశారు.... విజయ్ గోపాల్ రెడ్డి, కెవికే ప్రధాన కార్యదర్శి మరియు డా ఎన్ వెంకటేశ్వర్ రావు, సీనియర్ సైంటిస్టు, హెడ్ మాట్లాడుతూ రైతులను చైతన్యపరుస్తూ ప్రకృతి వ్యవసాయం వైపు ఆసక్తి చూపే విధంగా ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్ట్ ను గో మాత భూమాత భరత మాత అనే నినాదంతో 3 సంవత్సరాల పాటు 2 జమ్మికుంట, సైదాపూర్ మండలాలలోని 8 గ్రామాలలో 6340 మంది రైతులతో 10,000 ఎకరాలలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. దీనిలో భాగంగా ప్రకృతి వ్యవసాయంలో ఎక్కువ పెట్టుబడి లేకుండా ఆవు మూత్రం, ఆవు పేడ, పచ్చి రొట్టె ఎరువులతో నేల సారాన్ని పెంచడం, ప్రకృతి సిద్దమైన కాషాయాలు వంటివి ఉపయోగించడం వల్ల తెగుళ్ళు, పురుగుల నియంత్రణ తో పాటు రసాయన ఎరువులు, పురుగు మందులు లేకపోవడం వల్ల నాణ్యమైన పంటను పండించడం వల్ల ఆరోగ్యం ను మెరుగుపరుచుకునే దిశగా ముందుకు వెళ్ళే విధంగా ఈ ప్రాజెక్ట్ ను ప్రారంభించబోతునట్లు తెలిపారు గ్రామ నవ నిర్మాణ సమితి సంస్థ ను 1974 లో స్వర్గీయ పరిపాటి జనార్ధన్ రెడ్డి స్థాపించి యాభై సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సంస్థ స్వర్ణోత్సవాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సంస్థ యాభై సంవత్సరాలలో కృషి విజ్ఞాన కేంద్రం, ఇతర ప్రాజెక్ట్స్ ద్వారా గ్రామిణాభివృద్ధి, వ్యవసాయం, ఆరోగ్యం & విద్య మొదలగు వాటిపై అవగాహనా కల్పిస్తూ సేవ చేయడం జరుగుతుందని అన్నారు.. ఈ కార్యక్రమానికి జిల్లాస్థాయి వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు, కేవికే శాస్త్రవేత్తలు సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పి. కుమారస్వామి, డాక్యుమెంటేషన్ ఆఫీసరు రమాకాంత్, ఫీల్డ్ స్టాఫ్, ఇతర ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు..



# చొప్పదండి సర్కిల్ పరిధిలో కేసుల సంఖ్య 775

**చొప్పదండి, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి):**



ఎన్ని చట్టాలు చేసినా, అవగాహన సమావేశాలు నిర్వహిస్తున్నా, అపరాధ రుసుములు వసూలు చేసినా నేరాల సంఖ్య మాత్రం తగ్గటం లేదు. ప్రతి సంవత్సరం కేసుల సంఖ్య పెరుగుతూనే ఉంది. చొప్పదండి పోలీస్ సర్కిల్ పరిధిలో గత సంవత్సరం 702 కేసులు నమోదు కాగా ఈ సంవత్సరం 775 కేసులు నమోదయ్యాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు గత సంవత్సరం 289 కాగా ఈ సంవత్సరం 324 కేసులు నమోదయ్యాయి. చొప్పదండి స్టేషన్ పరిధిలో గతసంవత్సరం 215 కేసులు కాగా ఈ సంవత్సరం 286, రామడుగు పరిధిలో గత సంవత్సరం 189 కాగా, ఈ సంవత్సరం 216 కేసులు, గంగాధర పోలీస్ స్టేషన్ పరిధిలో గత సంవత్సరం 240 కాగా ఈ సంవత్సరం 273 కేసులు నమోదయ్యాయి. ఈ సంవత్సరం నమోదైన కేసుల్లో హత్యలు 3, కిడ్నాప్ లు 4, అత్యాచారాలు 6, రాబరి 1, దొంగతనాలు 20, దాడుల కేసులు 91, చీటింగ్ 78, హత్యాయత్నం 1గా ఉన్నాయని చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ గౌడ్ గురువారం "ప్రజా జ్యోతి" కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. యాక్సిడెంట్ కేసులు మొత్తం 77 నమోదు కాగా ,22 మంది చనిపోయినవి, 55 మంది గాయాలైనవి ఉన్నాయని పేర్కొన్నారు. వాహనాల డ్యామేజ్ కేసులు 3, కాగా 275 కేసులు భూమి వివాదాలు, దూషణలు, దాడులకు సంబంధించినవి ఉన్నాయని సిఐ తెలిపారు. మిస్సింగ్ కేసులు 38 కాగా 33 మందిని ట్రేస్ చేయడం జరిగిందని, ఇంకా 5 కేసులలో దర్యాప్తు జరుగుతుందని వివరించారు. ఆత్మహత్యలు ,మరణాలకు సంబంధించి 75 కేసులు నమోదయ్యాయని తెలిపారు. 22 కేసులలో 200 మందిని బైండోవర్ చేసినట్లు సిఐ పేర్కొన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, సీటు బెల్ట్ లేని కేసులు, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం తదితర కేసులలో 4,841 ఈ చలాన్ కేసులు నమోదు చేసి రూ. 11,37 ,815 వసూలు చేసినట్లు సీఐ చెప్పారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి



**చొప్పదండి, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి):**

రామడుగు మండలం లోని ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలను మాజీ మంత్రి సుద్దాల దేవయ్య గురువారం పరామర్శించారు.గుండి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు పొన్నం శ్రీనివాస్ గౌడ్ ఇటీవల అకాల మరణం చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదే విధంగా గోపాలరావుపెట్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు బండారి ఐల్లయ్య తల్లి ఇటీవల మరణించిగా వారి కుటుంబాన్ని కూడా పరామర్శించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్, పురేళ్ల శ్రీకాంత్ గౌడ్,మండల ఉపాధ్యక్షుడు కళ్లెం శివ, మండల యువ మోర్చా ఉపాధ్యక్షుడు బండారి శ్రీనివాస్,బూత్ కమిటీ అధ్యక్షుడు రేండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్ హేయమైన చర్య

### – మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక

**హుజురాబాద్, డిసెంబర్ 5, ప్రజాజ్యోతి:**



హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హైదరాబాదులో తన నివాసంలో పోలీసులు అరెస్టు చేయడం హేయమైన చర్య అని మున్సిపల్ చైర్ పర్సన్ గందెరాధిక – శ్రీనివాస్ అన్నారు. గురువారం హుజరాబాద్ లోని పాడి కౌశిక్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... తన ఫోన్ టాపింగ్ చేస్తున్నారని బంజారా హిల్స్ ఏసిపి అనుమతి తోనే ఫిర్యాదు చేయడానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పోలీస్ స్టేషన్ కి వెళ్లారని అన్నారు. పోలీస్ స్టేషన్ ఫిర్యాదు ఇచ్చేందుకు వెళ్లినందుకు విధులకు ఆటంకం కలిగించారని సిఐ ఫిర్యాదు చేయడం పోలీసుల విజ్ఞతికే వదిలేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే ఇంటి సరళిలో 100 మంది పోలీసులు పెట్టి ఇంట్లో చొరబడి అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పోరాడుతామని వారు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాడుతూ ప్రజా పక్షాన ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ప్రతాప్ తిరుమల్ రెడ్డి, అపరాజ ముత్యం రాజు, మక్కపల్లి కుమారస్వామి, బిఆర్ఎస్వి నాయకులు విడపు అనురాగ్, శివసాయి, గాలి సాయి, అనుదీప్, విజయ్ తదితరులు పాల్గొన్నారు

## నేల సంరక్షణపై అవగాహన సదస్సు



**కొడిమ్యాల, డిసెంబర్ 05, (ప్రజాజ్యోతి):**

ప్రపంచ నేల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని రైతు వేదికలలో ఏఈఓ లు నేల సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు.మట్టి నమూనా సేకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,మట్టి పరీక్షల వల్ల కలిగే లాభాలు వివరించడం జరిగింది.కార్యక్రమంలో ఏఈఓ లు రాజేష్,ప్రశాంత్, శ్రీలత, గ్రీష్మ,పలువురు రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**చొప్పదండి, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి):**



చొప్పదండి మున్సిపాలిటీ 11వ వార్డులో పందిళ్ళ రాజయ్య అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించారు. ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృశ్య జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు, చొప్పదండి మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు పిట్టల వెంకటేష్ 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. వెంకటేష్‌కు బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలియజేసింది.

## రైస్ మిల్ కార్మికుడు రోడ్డు ప్రమాదంలో మృతి

**సుల్తానాబాద్ డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి)**



సుల్తానాబాద్ మండలంలోని రైస్ మిల్ ఆపరేటర్ గా పనిచేస్తున్న కార్మికుడు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు స్థానిక సమాచారం మేరకు సుల్తానాబాద్ మండల పరిధి లోనిగల శాస్త్రినగర్ పల్ల రైస్ మిల్లు ఆపరేటర్ గా ప్రసాద్ పనిచేస్తూ వాహనంతో వస్తుండగా అతి వేగంగా వస్తున్న ఏపీ 15 టి ఏ 5589 లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలియజేశారు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారిస్తున్నట్టుగా తెలిపారు

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గాజుల అజయ్ గౌడ్

**కొడిమ్యాల, డిసెంబర్ 05, (ప్రజాజ్యోతి):**



మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నాచుపల్లి గ్రామానికి చెందిన గాజుల అజయ్ గౌడ్ ఎన్నికయ్యారు.మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ చేయగా సమీప అభ్యర్థిపై 619 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.ఈ మేరకు బుధవారం ఫలితాలు వెలువడ్డాయి.ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ మండలంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి శాయశక్తుల కృషిచేస్తానని, మూడోసారి ఓట్లు వేసి గెలిపించిన మండల కాంగ్రెస్ యువతకు కృతజ్ఞతలు తెలిపారు

## రైతులు పొలాల్లో కొయ్యకాలు కాల్చవద్దు



**చొప్పదండి, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి మండలం ఆర్నకొండలో వరిలో కొయ్యకాలు కాల్చడం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ మాట్లాడుతూ వరి పంటలో కొయ్య కాలు కాల్చడం వల్ల భూమిలో ఉన్న పంటకు మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోతాయన్నారు. తద్వారా పంటకు అందవలసిన పోషకాలు అందకుండా పంట తగ్గిపోవడం, వాయు కాలుష్యం పెరగడం జరుగుతుందని చెప్పారు. వరి కొయ్య కాల్చే బదులు రోటరీ మాల్చరు ద్వారా దున్ని, 100 కేజీ సూపర్ ఫాస్ట్ వేసుకోవడం ద్వారా కోయ కాలు మురుగుతుందని పేర్కొన్నారు. దీనివల్ల పంటకు మేలు జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్నకొండ సింగల్ విండో చైర్మన్ మినపాల తిరుపతిరావు, సీఈఓ కుమారస్వామి, ఏఈఓ రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి





**కొడిమ్యాల, డిసెంబర్ 05, (ప్రజాజ్యోతి):**

గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన కొడిమ్యాల మండల కేంద్రంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బస్టాండ్ ఆవరణలో గుర్తు తెలియని వ్యక్తి ఛాతీలో నొప్పి అని బాధపడుతుండగా స్థానికులు గమనించి 108 కు సమాచారం అందించగా,అంబులెన్స్ వచ్చే లోపే వ్యక్తి మరణించాడని తెలిపారు.మృతిని ఎడమ చేతిపై రామ మహేష్ అను పచ్చబొట్టు ఉందని,మృతుని వివరాలు తెలిసిన వారు ఎస్సై– 8712656831,సీఐ– 8712656818 నెంబర్లకి సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తేజస్వి



**గోదావరిఖని, డిసెంబర్ 5(ప్రజాజ్యోతి)**

యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గోదావరిఖని కి చెందిన తేజస్విప్రకాష్ ఎన్నికయ్యారు.ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్,పెద్దెల్లి తేజస్విప్రకాష్భారీమెజార్టీతో విజయం సాధించారు.రానున్న రోజులలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడటంతో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తేజస్వి హామీ ఇచ్చారు.తన గెలుపు కోసం సహకరించిన రాష్ట్ర ఐటి అండ్ పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,రామగుండం ఏం ఎల్ ఏ,పెద్దపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,కృషి చేసిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.కాగా యువజన కాంగ్రెస్ ఎన్నికలలో విజయం సాధించిన తేజస్వి ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో అభినందించారు.

## భాదిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**చొప్పదండి,డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి ):**

చొప్పదండి మండలంలో బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం పరామర్శించారు.చాకుంట గ్రామానికి చెందిన గాలిపెల్లి భక్కయ్య ఆనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించడంతో పాటు చొప్పదండి పట్టణంలో నిరుపేద కుటుంబానికి చెందిన పందిళ్ళ రాజయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.రాజయ్య కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, నాయకులు పెరుమాండ్ల గంగన్న, పురం రాజేశం, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మావురపు రాములు, పెద్ది రాజేందర్, బొడిగె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రైల్వేలో గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికులు డిఎంఆర్ కేస్ వైపే మొగ్గు




**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 05, ప్రజాజ్యోతి,**

భారతదేశ వ్యాప్తంగా రైల్వే శాఖలో జరుగుతున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో బి ఎం ఎస్ అనుబంధ సంఘమైన దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘం ( డి ఎం ఆర్ కే స్) వైపు కార్మికులు మొగ్గు చూపుతున్నారని బి ఎం ఎస్ నేతలు తెలిపారు .గురువారం రోజున బి ఎం ఎస్ నేతలు కరీంనగర్ లో మాట్లాడుతూ సికింద్రాబాద్ డివిజన్లోని కరీంనగర్ కార్మికులందరూ దక్షిణ మధ్య రైల్వే కార్మిక సం ఘం మేనిఫెస్టోకు ఆకర్షితులవుతున్నారన్నారు. ఎస్ సి, ఎస్ టి , ఓబీసీ అసోసియేషన్, ఆర్ కె టి ఎ, ఏఐఆర్టియు , , ఎస్ సి ఎస్ ఆర్ టీఏ ,రైల్వే ఇంజనీరింగ్ ఫెడరేషన్, ట్రైన్ కంట్రోల్ మేనేజర్ అసోసియేషన్ మద్దతుతో దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘం దూసుకుపోతుందని, కచ్చితంగా సంఘం ఎన్నికల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బి ఎం ఎస్ నేతలు రైల్వే నాయకులు జడ్ డబ్ల్యూసి మెంబర్ బొమ్మనవేని చంద్రమౌళి, డివిజన్ అసిస్టెంట్ ప్రెసిడెంట్ పోతరవెన కుమారస్వామి, బూర్ల తిరుపతి, కొత్త శ్రీనివాస్ లను కలిసి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ , కరీంనగర్ జిల్లా నాయకులు పసుల శ్రవణ్ ,తొర్తి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల మంజూరుకు కృషి

**మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించండి**

**ప్రతి పట్టభద్రుడు డిసెంబర్ 09లోపు తమ ఓటును నమోదు చేసుకోవాలి**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 05, (ప్రజాజ్యోతి )**

ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులతో పాటు వారికి ( మినిమం బేసిక్ సాలరీ ) కనీస వేతనం అమలుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా వి. నరేందర్ రెడ్డి వెల్లడించారు.గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో పలువురు పట్టభద్రులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న నిరుద్యోగ సమస్యను రూపుమాపుతానని ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేసి పట్టభద్రులకు అండగా ఉంటానని అన్నారు.ప్రైవేటు డిగ్రీ,పీజీ కళాశాలల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్ మెంటు బకాయిలు విడుదల గాక చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారికి ప్రతి 3 నెలలకు ఒకసారి విడుదల అయ్యే విధంగా వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు..ప్రైవేట్ స్కూల్ , కళాశాల ల పర్మిషన్ సమయం లో కొన్ని కఠిన నిబంధనలు ఉన్నాయని వాటిని సులభతరం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత ప్రభుత్వం నుండి వచ్చే వేతనాన్ని నిరుపేద విద్యార్థులకు, పట్టభద్రుల సంక్షేమానికి ఒక నిధి ఏర్పాటు చేసి★**వారి అవసరాల కోసం ఖర్చు చేస్తానని అన్నారు**.. రాష్ట్రవ్యాప్తంగా పలు సంస్థలలో పనిచేస్తున్న పార్ట్ టైం , గెస్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

**డిసెంబర్ 09లోపు ఓటును నమోదు చేసుకోవాలి...**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చివరి తేదీ డిసెంబర్ 09వరకే ఉందని కేవలం 4 రోజులు మాత్రమే మిగిలి ఉందని.. ఓటరుగా నమోదు కోసం 924 002 1444 నెంబరుకు మిస్డ్ కాల్ ఇస్తే తమ సిబ్బంది మీ వద్దకు వచ్చి ఓటరు నమోదుకు సహకరిస్తారని వెల్లడించారు.ఓటరు నమోదు కోసం .డిగ్రీ మెమో ఒరిజినల్ లేదా ప్రొవిజినల్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఫోన్ నంబర్, ఇ-మెయిల్ ఐడి అన్నింటిని ఈ నెంబర్ కు 91602 94441 వాట్సాప్★ చేస్తే తమ సిబ్బంది సహకరిస్తారని అన్నారు.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నవంబర్ 1, 2021లోపు డిగ్రీ పూర్తి చేసి ఉన్నవారు అర్హులు.అని పేర్కొన్నారు.

# తెలంగాణలో నియంత పాలన నడుస్తోంది

**–ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, హరీష్ రావు ను వెంటనే విడుదల చేయాలి**

**బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్**

**హుజురాబాద్, డిసెంబర్ 5, ప్రజా జ్యోతి :**



తెలంగాణలో ప్రజా పాలన కాదు నియంత పాలన కొనసాగుతుందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు, జగదీశ్ రెడ్డి లతో పాటు బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియంత పాలన నడుస్తుందని అన్నారు. తన ఫోన్ టాపింగ్ జరుగుతుందంటూ పిటిషన్ ఇవ్వడానికి బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్ కు వెళ్లిన కౌశిక్ రెడ్డి ఫిర్యాదు తీసుకోకుండా తిరిగి అతనిపైనే కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించే గొంతుకలైన కౌశిక్ రెడ్డి, హరీష్ రావు లను అరెస్టు చేసి గొంతు నొక్కి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి తీరును ప్రజలంతా గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా గుణపాఠం చెబుతారన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలును పక్కకు పెట్టి ఆరు గ్యారంటీల అమలు కోసం పోరాడుతున్న నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఇరుమల్ల సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కిరణ్, నాయకులు ఇమ్రాన్, విడపు అనురాగ్, సంగెం ఐలయ్య, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల వసతిగృహాల సమస్యలు పరిష్కరించాలి

**బి ఆర్ ఎస్ పెద్దపెల్లి జిల్లా ఇంచార్జ్ శ్రీనివాస్**

**గోదావరిఖని, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి )**



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల వసతి గృహాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బి ఆర్ ఎస్ పెద్దపెల్లి జిల్లా ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ డిమాండ్ చేశారు.బడిబాట గురుకుల పోరుబాట కార్యక్రమం లో భాగంగా గురువారం టిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో గోదావరిఖని,రామగుండం,పాలకుర్తి మండలం లోని వసతి గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం గోదావరిఖని పట్టణంలోని,మార్కండేయ కాలనీలోని ఎస్సీ బాలల వసతి గృహం,పద్మవతి కాలనీలోని ఎస్సీ బాలికల వసతిగృహం,పాలకుర్తి మండలంలోని జయ్యారం గ్రామంలో ఎస్సీ బాలల వసతి గృహాలకు సొంత భవనాలు , వంట గదులు లేవని, వంట సిబ్బంది కూడా సరిపోవడం లేదన్నారు.తరగతి గదులను వంట రూములుగా నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వంట గదిలో నాణ్యమైన సరుకులు లేవన్నారు.మార్కండేయ కాలనీలోని ఎస్సీ బాలల వసతి గృహంలో బాత్రూములకు డోర్ లు లేవని ,వసతిగృహ పరిసరాలు పరిశుభ్రంగా లేవని,కొత్త మెను పాటించడం లేదని,చలి తీవ్రత ఉన్నా కూడా బ్లాంకెట్స్ ఇవ్వడం లేదని,కొన్ని హాస్టల్లో వార్డెన్స్ అందుబాటులో ఉండడం లేదన్నారు.రామగుండం పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల పరిశీలించడానికి అనుమతించలేదని ఆరోపించారు.సొంత భవనాలు ఉన్నప్పటికీ వసతి గృహ పరిసరాల్లో పాములు తేళ్లు ఇతర విషపురుగులు తిరుగుతున్నాయని,షూలు రాలేదు,బ్లాంకెట్స్ కొంతమందికి ఇవ్వలేదని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని విద్యాశాఖ మంత్రిని, సంక్షేమ శాఖల మంత్రిని నియమించి గురుకుల వసతిగృహాలను సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు .లేనిపక్షంలో సమస్యలు పరిష్కరించేవరకు కూడా బిఆర్ఎస్ విద్యార్థి విభాగం పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజుల శివ,నాయకులు వలియొద్దీన్, ఉప్పు శివకుమార్ పటేల్,నాయిని అన్వేష్ పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ యూ ఐ జాయిన్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్

**జగిత్యాల బ్యూరో డిసెంబర్ 05 ప్రజా జ్యోతి:**

జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో గురువారం ఎన్ ఎస్ యూ ఐ జాయిన్ పోస్టర్ ను కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్పు ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు ఆవిష్కరించారు. చెట్టె భార్గవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ ఎస్ యూ ఐ విద్యార్థి విభాగం నాయకులు ఉన్నారు.



# నిధుల కేటాయింపులో కరీంనగర్ జిల్లా పై సర్కార్ వివక్ష

### ఎమ్మెల్యే గంగుల కమలాకర్

*గర్ రూరల్, డిసెంబర్ 05,,ప్రజాజ్యోతి,*

కరీంనగర్ జిల్లాకు నిధుల కేటాయింపులో కాంగ్రెస్ సర్కార్ వివక్ష చూపుతుందని జిల్లాకు నిధులు తేవడంలో మంత్రులు విఫలం అయ్యారని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు,అమృత్ పథకంలో భాగంగా గురువారం కొత్తపల్లిలో నూతనంగా నిర్మించే వాటర్ ట్యాంక్ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం నూతనంగా



నిర్మించిన హెల్త్ సబ్ సెంటర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధుల సాధన కోసం త్వరలోనే బి.అర్.ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని ప్రకటించారు.కెసిఆర్ సీఎంగా ఉన్నప్పుడు కరీంనగర్ లో ప్రతిరోజూ తాగు నీరు సరఫరా చేశామన్నారు.అలాగే 24 గంటల తాగు నీరు కోసం కూడా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం హెల్త్ సబ్ సెంటర్లకు నిధులు ఇవ్వకపోవడంతో విద్యుత్ అధికారులు కరెంట్ కట్ చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం కరెంట్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నాయకులకు ఘనంగా సన్మానం

### ★ యువజన కాంగ్రెస్ ఫలితాల్లో విజయం సాధించిన వారికి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ లక్ష్మణ్ మరియు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

*రాయికల్,నవంబర్ 5, ప్రజాజ్యోతి*

యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలలో రాయికల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎలేటి జలంధర్ ,ఉపాధ్యక్షులుగా జక్కుల సాగర్ , పోతు ప్రవళిక, అబ్దుల్ మసూద్ గుమ్మడి సంతోష్...ప్రధాన కార్యదర్శిగా పురుషోత్తం ,మహేష్ మరియు జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ షాకీర్ బొడ్డు గంగాధర్ వైస్ ప్రెసిడెంట్ గా రాకేష్ నాయక్ మరియు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బోదాసు జలపతి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా బాపురపు రాజీవ్ ఎంపికగా వారిని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మరియు జిల్లా అధ్యక్షుడు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు . రాబోయే రోజుల్లో పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొని ప్రభుత్వం నుంచి అందించే ఫలాలను ప్రజలకు చేరవేసి పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజు రెడ్డి ,గుర్రం మహేందర్ గౌడ్ ,అత్తినేని గంగారెడ్డి, కొయ్యడి మహిపాల్ రెడ్డి, తలారి రాజేష్ , ఎంబరి వెంకటేష్, ఆదిరెడ్డి,పుల్లూరి రాజు,ముజాజ్ , లక్ష్మణ్,గణేష్ పాల్గొని ఎన్నికైన సభ్యులను అభినందించారు..యువజన కాంగ్రెస్ నాయకులు సమన్వయంతో పని చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలని అన్నారు.ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో యూత్ కాంగ్రెస్ ప్రధాన పాత్ర పోషించాలి ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు అప్ ని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,శ్రీధర్ బాబు ప్రారంభించారు పేద వారు అయిన అర్హులు అందరికి అప్ ద్వారా దరఖాస్తు చేయాలని తెలిపారు గతంలో 200 ఎకరాల స్థలం సేకరించి 100 గజాలలో పేద ప్రజలకు శాశ్వత ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టి 4,000 ఇండ్లను నిర్మాణం చేశాం తదుపరి దురదృష్టవశాత్తు నేను ఓటమి చెందడం ఇందిరమ్మ ఇంటి నిర్మాణం వివిధ దశలలో నిలిపివేయపడ్డాయి ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పూర్తి చేస్తే జీవన్ రెడ్డి కి ఎక్కడ పేరు వస్తుందో అని ఇండ్ల నిర్మాణం పూర్తి చేయలేదు గత ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డి సేకరించిన స్థలంలోనే డబల్ బెడ్ రూమ్ అని నిర్మాణం చేస్తే వాటిలో సరైన మౌలిక సదుపాయాలు లేవు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డబల్ బెడ్ రూం మౌలిక సదుపాయాల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు..ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీ



బలోపేతానికి కృషి చేయాలని అన్నారు దేశంలోనే ఏ రాజకీయ పార్టీ రైతాంగానికి ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయలేదు అన్నారు ఆనాడు సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ చైర్ పర్సన్ గా నిర్ణయం తీసుకొని దేశంలో రైతాంగానికి లక్ష రూపాయలు ఏకకాలంలో రుణమాఫీ జరిగింది ఈరోజు మళ్లీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఏకకాలంలో రుణమాఫీ చేశారని అన్నారు తెలంగాణలో అమలవుతున్న పథకాలు ఇతర రాష్ట్రాలలో బిజెపి కానీ ఇతర ఏ పార్టీ కూడా అమలు చేయడం లేదు అని అన్నారు బిజెపి చార్జిషీట్ వేస్తే నేను అడిగాను తెలంగాణలో అమలు చేస్తున్న ఉచిత రవాణా కానీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 రూపాయలకు సబ్సిడీ గ్యాస్ ఇలా ఏ పథకమైన బిజెపి పాలిత రాష్ట్రాలలో అమలు అవుతున్నాయా అని బీజేపీ నాయకులను ప్రశ్నించారు రైతులు చలో ఢిల్లీ బాటను పట్టారు కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించాలని రైతాంగం చలో ఢిల్లీ బాట పడుతున్నారు కానీ తెలంగాణా ప్రభుత్వం మద్దతు ధరతో పాటు బోనస్ రైతాంగానికి ఇస్తుంది తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు బీజేపీ ప్రభుత్వం హామీ ఇచ్చిన 2 కోట్ల ఉద్యోగాలు ఎం అయినాయి విదేశాలలో ఉన్న నల్లధనాన్ని తీసుకువస్థ అన్నారు తీసుకువచ్చారా అని అన్నారు బి ఆర్ ఎస్ కూడా ఛార్జ్ షీట్ వేస్తా అంటుంది మొన్నటి దాకా ప్రభుత్వం లో ఉండి ఎం చేశారు అని అన్నారు బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఇవ్వలేని ఉద్యోగాలు కాంగ్రెస్ పార్టీ ఇస్తున్నందుకు ఛార్జ్ షీట్ వేస్తార అని అన్నారు పెద్దపల్లి సభలో ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు ..గతంలో ఎన్నడు లేని విదంగా తెలంగాణ రాష్ట్రం రైతాంగం వరి సాగు చేశారు అని రైతులకు మద్దతు ధర తో పాటు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది యువజన కాంగ్రెస్ నాయకులు ఈ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలి అని అన్నారు.

# 10 నుంచి సిఎం కప్ ఆటల పోటీలు

*కరీంనగర్ రూరల్, డిసెంబర్ 05,ప్రజాజ్యోతి*




ఈనెల 10 నుంచి 12 వరకు నగునూర్ జెడ్పి ఉన్నత పాఠశాల మైదానంలో సీ ఎం కప్ 2024 కరీంనగర్ రూరల్ మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్డిఓ మహేశ్వర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు,ఈ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు తప్పకుండా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయించుకొని రావాలని తెలిపారు.కబడ్డీ ఖో–ఖో,వాలీబాల్ పోటీలను 10వ తేదీన బాలికలకు 11న బాలురకు 12న బాలురు,బాలికలకు అథ్లెటిక్స్ నిర్వహిస్తామని తెలిపారు క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చక్కగా క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించి జిఎంల్లా స్థాయికి తర్వాత రాష్ట్ర స్థాయికి ఎంపికై మన మండలానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ సమావేశంలో తాసిల్దార్ రాజు, ఎంపీడీవో సంజీవరావు,ఎంపీ ఓ జగన్మోహన్ రెడ్డి, సూపరింటెండెంట్ సంపత్ కుమార్ ,ఎంఈఓ రవీందర్,ఎస్సై కరీంనగర్ రూరల్,ఎస్ జి ఎఫ్ సెక్రటరీ రమేష్,పీడీలు సౌజన్య ,శ్రీనివాస్,క్రీడాకారులు రాజు, అంజన్ సాయి,అరవింద్ పాల్గొన్నారు.

# నేటి యువతరమే రేపటి నాయకులు

*రాయికల్,నవంబర్ 5,ప్రజాజ్యోతి*



యువజన కాంగ్రెస్ ఎన్నికలలో భాగంగా కష్టపడిన ఫలితం నేడు ఫలితాలు చూపించాయి...ప్రతి పార్టీకి , ప్రతి ఒక్క నాయకునికి యువతరం కచ్చితంగా ఉపయోగపడుతుంది... రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత ముందుకు తెలిసుకెళ్లడానికి సరి కొత్త యువ నాయకులతో రానుంది..జిల్లా , మండల నాయకులలో ఎక్కువగా మగ వారికి అవకాశాలు వస్తాయి.. కానీ మా మహిళలకు కూడా ఇలాంటి అవకాశాలు రావడం చాలా ఆనందకరం.. ఇలాంటి అవకాశాల్ని మేము సద్వినియోగం చేసుకుంటూ రేపటి రోజుల్లో రెట్టింపు ఉత్సాహంతో మా వంతు కృషి కచ్చితంగా పార్టీ కి అందజేస్తాం అని యూత్ కాంగ్రెస్ రాయికల్ మండల ఉపాధ్యక్షురాలు పోతు ప్రవళిక తెలిపారు.

# మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రాం సారయ్య

*హుజురాబాద్, డిసెంబర్ 5, ప్రజా జ్యోతి:*



మాదిగ ఐక్య సంక్షేమ సంఘం (మాస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రామ్ సారయ్య ను వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దపాక రవీందర్ తెలిపారు. మాదిగ జాతి ఐక్యత అభివృద్ధి కోసం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 2న మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హుజురాబాద్ ప్రాంతానికి చెందిన దళిత నాయకులు రాం సారయ్య ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించినట్లు ఆయన తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర దళిత నాయకులకు రాం సారయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాం సారయ్య మాట్లాడుతూ... సంఘ బలోపేతానికి, మాదిగ జాతి ఐక్యత కోసం కృషి చేస్తానని వారు అన్నారు.

# కరాటే శిక్షణతో బాలబాలికల్లో ఆత్మస్థైర్యం



*చొప్పదండి, డిసెంబర్ 5 ( ప్రజా జ్యోతి ):*

కరాటే శిక్షణతో బాలబాలికలకు మానసిక ఉల్లాసంతో పాటు ఆత్మస్థైర్యం అలవడుతుందని చొప్పదండి ఎస్ఐ అనూష అన్నారు. స్థానిక లిటిల్స్ ఐలాండ్ ఉన్నత పాఠశాలలో జరిగిన కరాటే పోటీల కార్యక్రమానికి ఎస్ఐ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మరో ముఖ్య అతిథిగా మండల ట్రస్మ అధ్యక్షులు గుర్రం ఆనంద రెడ్డి హాజరయ్యారు. జపాన్ కరాటే అసోసియేషన్ షోటకాన్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో 100 మంది బాలబాలికలు పాల్గొన్నారు. వైట్ బెల్ట్ నుండి బ్లాక్ బెల్ట్ వరకు గ్రేడింగ్ లో పాల్గొన్నారు. విజేతలకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇన్ స్ట్రక్టర్ కే .శ్రీనివాస చారి, తెలంగాణ పోలీస్ అకాడమీ ఇన్ స్ట్రక్టర్ సి.నాగరాజు, చొప్పదండి కరాటే శిక్షణ మాస్టర్ సుంకె రాజు, లిటిల్స్ ఐలాండ్ కరస్పాండెంట్ కె రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

### బిఆర్ఎస్ యూత్ కోఆర్డినేటర్ – జెకె

*జమ్మికుంట,డిసెంబర్ 05,ప్రజాజ్యోతి:*



ప్రజాస్వామ్య ప్రభుత్వం ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకునే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా పోలీసు బలగాలతో ఇండ్ల పైకి పంపి హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ని మాజీ మంత్రి హరీష్ రావుని అరెస్ట్ చేయడం చట్టవ్యతిరేకమైన పని అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని హుజరాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ యూత్ కోఆర్డినేటర్ – జెకె అన్నారు..జమ్మికుంట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెకె మాట్లాడుతూ ఒక ప్రజా ప్రతినిధిగా పోలీస్ స్టేషన్ మా పార్టీ ఎమ్మెల్యేల,ఇతర నాయకుల ఫోన్లను టాప్ చేస్తున్నారని బుధవారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగిందని సమయానికి సిఐ లేకపోడం తో తమ పిర్యాదు తీసుకోవాలని రాజ్యాంగ బద్దంగా తీసుకోవాలని పోలీసులకు చెప్పడం జరిగిందని దీనిని నేరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేసి, రాష్ట్ర ప్రభుత్వ అసమర్థ పాలనపై ప్రజలకు ఎప్పటికప్పుడు తెలిసేలా అలుపెరగకుండా పోరాటం చేస్తూ ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ... నిత్యం ప్రజల పక్షాన కొట్లాడుతూ... ఈ ప్రభుత్వానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న మాజీమంత్రి ఎమ్మెల్యేలు హరీష్‌రావు, కౌశిక్ రెడ్డి లను అరెస్టు చేయడం సిగ్గుచేటని, అరెస్ట్ లతో బెదిరింపులకు గురిచేసిన.. ఉద్యమం తమకు కొత్త కాదని అరెస్టులకు భయపడేది లేదని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రా సాధన కోసం ఎన్నో అరెస్టులు కేసులు ఎదుర్కొనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించారని ఈ అరెస్టులతో బెదిరించలేరని తాటాకు చప్పుళ్ళకు భయపడేది లేదని తీవ్రంగా మండిపడ్డారు..

## తెలంగాణ వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి కి స్వాగతం పలికిన నాయకులు



**జమ్మికుంట,డిసెంబరు05,ప్రజాజ్యోతి:**

జమ్మికుంటపట్టణంలోని ప్రకాశంకృషివిజ్ఞానకేంద్రంలోగ్రామనవనిర్మాణ సమితిస్వర్ణోత్సవాలలో భాగంగా గురువారం ప్రపంచ నేలల దినోత్సవం,ప్రకృతివ్యవసాయప్రాజెక్టుప్రారంభోత్సవకార్యక్రమానికిముఖ్యఅతిథిగాహాజరైన తెలంగాణవ్యవసాయకమిషన్ చైర్మన్ కోదండరెడ్డికి జమ్మికుంటపట్టణానికి స్వాగతం పలికి టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న – కోటి పూల బొకే ఇచ్చి శాలువతో ఘనంగా సత్కరించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**కొడిమ్యాల,డిసెంబర్ 05, (ప్రజాజ్యోతి):**

మండలం జేఎన్టీయూ నాచుపల్లిలో ఈఈఈ విభాగంలో ల్యాబ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కొత్తూరి సురేందర్ కుటుంబానికి జేఎన్టీయూ ఉపాధ్యాయ,సహోద్యోగులు, విద్యార్థుల బృందం అండగా నిలిచారు.మృతుని కుటుంబానికి 2 లక్షల రూపాయల ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్ ను ప్రిన్సిపాల్ డా.బిట్ల ప్రభాకర్ చేతుల మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.సురేందర్ చికిత్స పొందుతున్న సమయంలో కూడా 61 వేల రూపాయలు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.వైస్ ప్రిన్సిపాల్ డా.వసంత కుమార్,ఈఈఈ విభాగాధిపతి డా.శ్రీనివాస్,అధ్యాపకులు,సహా ఉద్యోగులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## హోరాహోరీ పోరులో బుడిగె శ్రీకాంత్ ను వరించిన అధ్యక్ష పదవి



**జమ్మికుంట, డిసెంబర్05,ప్రజాజ్యోతి:**

తెలంగాణరాష్ట్రయువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా జమ్మికుంట మండల అధ్యక్షునిగా 21 మంది పోటీ చేయగా ఆ ఫలితాలను యువజన కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ బుధవారం విడుదల చేసిన ఈ ఎన్నికల ఫలితాలలో 870మెజారిటీ ఓట్లతో జమ్మికుంట పట్టణానికి చెందిన బుడిగె శ్రీకాంత్ జమ్మికుంట మండల అధ్యక్షునిగా గెలుపొందారు..ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మీడియా ప్రతినిధులతో మాట్లాడు తూ ఈ విజయం జమ్మికుంట మండల యువతీ యువకుల విద్యార్థిని విద్యార్థుల విజయమని నిత్యం వారి సేవలో నిమగ్నం అవుతానని బుడుగే శ్రీకాంత్ తెలిపారు.తన గెలుపుకు సహకరించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు.

# ఆడపిల్లలు ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి

### కరాటే లో బంగారు పతకం సాధించిన కావ్య కు సన్మానం.

### సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్ కరస్పాండెంట్ సునీల్

**జమ్మికుంట, డిసెంబర్05,ప్రజాజ్యోతి:**



వరంగల్ లోని యం ఆర్ కరాటే అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన రెండవ జాతీయ స్థాయి కరాటే పోటీలలో పలు రాష్ట్రాల నుండి విద్యార్థులు పాల్గొనగా జమ్మికుంట పట్టణం మారుతి నగర్ కు చేసిన జన్ను రమేష్ కుమార్తె జన్ను కావ్య జాతీయ కరాటే పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభను కనబరిచి బంగారు పతకం అందుకున్న సంధర్బంగా గురువారం సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్కరస్పాండెంట్ సునీల్ కుమార్ శాలువాతో ఘనంగాసన్మానించారు..ఈ సందర్భంగా సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్ కరస్పాండెంట్ సునీల్ కుమార్ మాట్లాడుతూనేటి సమాజంలో ఆడపిల్లలను బయటికి పంపించలేని తల్లిదండ్రులు ఉన్నప్పటికీ జమ్మికుంట పట్టణ పరిధి లోని మారుతి నగర్ లో నివాసముంటున్న జన్ను రమేష్ మాత్రం తన బిడ్డ కావ్యను నిర్భయంగా గత 8 నెలలుగా మాస్టర్ జలీల్ వద్ద ప్రత్యేక కరాటే శిక్షణ ఇప్పించడం అభినందనీయం అని కొనియాడారు..కావ్య జాతీయ కరాటే పోటీలలోనే కాకుండా అంతర్ జాతీయ పోటీలలో పతకాలు తీసుకువచ్చి దేశం గర్వ పడే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు.అదే విధంగా విద్యార్థినీ, విద్యార్థులుయువతి యువకులు ఎలాంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా తమ తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో స్కూల్స్, కాలేజీలకు పంపుతున్నప్పటికి కొంత మంది పిల్లలు జల్సాలకు అలవాటు పడి వారి బంగారు భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారని ఆన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేణు గోపాల్, క్లాస్ టీచర్ రాధిక ,జాన్,అంతర్జాతీయక్రీడాకారులు,గ్లోబల్ షోటోకాన్ కరాటే డూ ఇండియా కరీంనగర్ జిల్లా గౌరవ అధ్యక్షులు అంబాల ప్రభాకర్ పాల్గొన్నారు.

# భారతదేశ చుక్కాని

# బాబా సాహెబ్ అంబేద్కర్

### నేడు అంబేద్కర్ 68వ వర్ధంతి

### మీసాల మల్లిక్

### తెలంగాణ ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు

### బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 05, (ప్రజాజ్యోతి)**

బాబా సాహెబ్ డాక్టర్ భీమ్ రావ్ రామ్ జీ అంబేద్కర్ (1891–1956) ఒక గొప్ప సామాజిక సంస్కర్త, రాజనీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాత, మరియు దళితుల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు. ఆయన 1956 డిసెంబర్ 6న ఈ లోకం నుండి విడిచిపెట్టాడు.

**అంబేద్కర్ జీవితం జననం...**

అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ లోని మౌ హౌలో జన్మించారు. ఆయన మహార దళిత కుటుంబానికి చెందినవారు.

**విద్యాభ్యాసం...**

దరిద్రత మరియు కుల వివక్షలను ఎదుర్కొంటూనే, అంబేద్కర్ విదేశాలలో చదువుకుని, ఆర్థికశాస్త్రం మరియు న్యాయశాస్త్రంలో నైపుణ్యం సాధించారు. ఆయన కోలంబియా విశ్వవిద్యాలయం మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో విద్యాభ్యాసం పూర్తి చేశారు.

**కుల వివక్ష వ్యతిరేక పోరాటం...**

అంబేద్కర్ భారతదేశంలో అంటరానితనాన్ని అడ్డుకునేందుకు ఎన్నో ఉద్యమాలు నడిపారు. ఆయన దళితుల హక్కుల కోసం ఉద్యమించడమే కాకుండా, వారిని సమాజంలో గౌరవప్రదమైన స్థాయికి తీసుకురావడానికి కృషి చేశారు.

**భారత రాజ్యాంగం నిర్మాణం....**

అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా వ్యవహరించారు.ఆయన అందించిన రాజ్యాంగం సమానత్వం, స్వాతంత్ర్యం, మరియు న్యాయాన్ని ముందుంచింది.

**బౌద్ధ ధర్మంలో మార్పు....**

జీవితాంతం కుల వివక్ష ఎదుర్కొన్న అంబేద్కర్ చివరికి 1956లో బౌద్ధ ధర్మంలో చేరారు. ఈ మార్పు ద్వారా ఆయన తనను తాను ఆధ్యాత్మికంగా సమర్థునిగా తీర్చుకున్నారు.

**అంబేద్కర్ స్ఫూర్తి...**

బాబా సాహెబ్ అంబేద్కర్ యొక్క శ్రమ, త్యాగం, మరియు ధైర్యం మనకు శక్తిని, స్ఫూర్తిని ఇస్తాయి. భారతదేశంలో సమానత్వం, సమగ్రతను నెలకొల్పడానికి ఆయన కలలు మనకు మార్గదర్శకంగా నిలుస్తాయి.అంబేద్కర్ రాకతో సామాజిక అసమానతలపై,కిందికులాలపోరాటాలఉద్యమాలు ప్రాంతీయ పరిధిని దాటి జాతీయస్థాయి ఉద్యమాలుగా మారినాయి. బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదంతో నిన్న వర్గాల ప్రజలందరినీ సంఘటితం చేశాయి. దళిత జాతులను పట్టిపీడిస్తున్న అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా మహారాష్ట్రలోని నాసిక్‌లో అంబేద్కర్ చేసిన మహద్ చెరువు పోరాటం దళిత జాతి ప్రజలందరినీ మేలుకొలిపింది. ఆనాటి రోజుల్లో అదొక విప్లవాత్మక మార్పు.అలాగే ఆలయాల ప్రవేశాలు, పాఠశాలల్లో చదువు, త్రాగునీరు బలహీన వర్గాలకు చదువు అందాలని అంబేద్కర్ గారు పట్టుబట్టారు. ఆధిపత్య వర్గాల నుండి రక్షణ పొందుటకు అణగారిన వర్గాల వారు బాగా చదువడమే ఏకైక మార్గమని,అందరికీ విద్య అందుబాటులో ఉండాలని నినదించారు.బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాలు పొంది తమ వర్గాల వారి ప్రయోజనం కోసం పాటుపడాలని అంబేద్కర్ అన్నారు. ఇంగ్లాండులో మూడో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న అంబేద్కర్ దళిత జాతి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. రౌండ్ టేబుల్ సమావేశంలో వయోజనులందరికీ ఓటు హక్కు ఉండాలని నొక్కివక్కాణించారు.అలాగే దళిత జాతులు సమాజంలో విస్మరించబడ్డాయని వారికి ప్రత్యేకమైన నియోజకవర్గాలు ఉండాలని డిమాండ్ చేశారు.ఆ డిమాండ్ రిజర్వేషన్ వ్యవస్థకు మూలకారణమైంది.అంటరాని కులాలు ఆర్థికంగా, రాజకీయంగా బలపడనిదే వారి సమస్యలకు పరిష్కారం దొరకదని భావించారు.

1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మేధావి అయిన అంబేద్కర్ భారతదేశానికి ప్రజాస్వామ్య పునాది వేయడంలో కీలక పాత్ర పోషించారు. భారతదేశానికి తొలి న్యాయశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి తన పదవీకాలంలో సామాజిక ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. అంబేద్కర్ మనదేశంలో కార్మిక చట్టాలకు సంబంధించి అనేక మార్పులు చేశారు. అతని ప్రగతిశీల ఆలోచన 12 గంటల పని దినాన్ని ఎనిమిది గంటలకు మార్చడం జరిగింది.పార్లమెంట్లో మొట్ట మొదటగా హిందుకోడ్ బిల్లు కోసం అంబేద్కర్ పోరాటం సాగించారు. వివాహం, వారసత్వ విషయంలో మహిళలకు సమాన హక్కులు కల్పించడం ఈ బిల్లు ముఖ్య లక్ష్యం. పార్లమెంటులో హిందూ కోడ్ బిల్లు ఆమోదం పొందకపోవడంతో తన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. కార్మిక ఉద్యోగ మహిళలకు మెటర్నిటీ సెలవుల కోసం ఆరోజుల్లోనే ఉద్యమించాడు.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 3 ద్వారా చిన్న రాష్ట్రాలు ఏర్పాటు చేసుకోవచ్చునని తెలిపి పరోక్షంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సహకరించారు. 1955 లో అంబేద్కర్ రాసిన థాట్స్ ఆన్ లింగిస్టిక్ స్టేట్ పుస్తకంలో మధ్యప్రదేశ్,బీహార్‌లను విభజించాలని సూచించారు. ఈ పుస్తకాన్ని రాసిన దాదాపు 45 సంవత్సరాల కు 2000 సంవత్సరంలో ప్రాంతాల విభజన జరిగినది అంటే అంబేద్కర్ ఎంతో ముందు చూపు కలిగిన దార్శనికుడు అర్థం చేసుకోవచ్చు.బాబా సాహెబ్ అంబేద్కర్ డిసెంబర్ 6,1956 న పరమపదించారు. ఆ మహనీయుని వర్ధంతి ని మహా పరినిర్వాన్ దివస్ గా పాటిస్తారు.అంబేద్కర్ ఆశయాలు దేశంలో వర్ధిల్లాలి అన్న, అంబేద్కర్ కలలు సహకారం కావాలంటే, రాజ్యాధికారంలో బడుగు బలహీన వర్గాలకు, పేదలకు, మహిళలకు సమాన అవకాశం కల్పించాలి. అంబేద్కర్ కలలు కన్నా రాజ్యాధికారం బహుజనుల చేతిలోకి రావడానికి బహుజన ప్రజలు స్వయం ప్రీతమైతమ హక్కుల సాధనకు కృషి చేయాలి. బహుజన యువత విద్యావంతులు కవులు కళాకారులు అందరూ ముందుకు వచ్చి ఆయా సామాజిక వర్గాలలో చైతన్యం కలిగించాలి. దేశ భవిష్యత్తు కోసం అభివృద్ధి కోసం యువత ముందు వరుసలో ఉండి ప్రజలను చైతన్యవంతం చేసి రాజ్యాధికారం వైపు నడిపించాలి.ఈరోజు ఆయన 68వ వర్ధంతిని పురస్కరించుకుని, అంబేద్కర్ జీవిత చరిత్రను, ఆలోచనలను మనం గుర్తించుకుందాం. సమాజంలో సమానత్వం కోసం ఆయన ఆశించిన విధంగా మనం ముందుకు సాగాలి.

# బడుగు బలహీన వర్గాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

### మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట★

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

*జగిత్యాల బ్యూరో డిసెంబర్ 05 ప్రజా జ్యోతి:*




బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమనిమహిళల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశ పెడుతూ వారికి పెద్ద పీట వేస్తున్నదని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.గురువారం జగిత్యాల కొత్త బస్టాండ్ ప్రాంతంలో ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవాలను జగిత్యాల ఆర్టీసీ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ జి. సునీత నిర్వహించగా ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈసందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ6 గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని అన్నారు. కార్మికుల సంక్షేమం,ఆర్టీసీ పరిరక్షణకు, ప్రయాణికుల సౌకర్యానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత ఆర్టీసీ కార్మికులపై ఉందని అన్నారు. ప్రతి గ్రామానికి బస్ సర్వీస్ ప్రారంభించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తోందన్నారు.ప్రజల ఆశీర్వాదంతోఅధికారంలోరాగానేపేదల సంక్షేమం కొరకు,ఇప్పటికే పలు గ్యారంటీలను అమలు చేశామని అన్నారు. ఎన్నికల్లో గెలిచిన రెండు రోజుల్లోనే మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనిలక్ష్యంతోఆరోగ్యశ్రీపరిమితిని 10 లక్షలకు పెంచామన్నారు. గృహలక్ష్మి పథకంలో భాగంగా 200 వందల యూనిట్ల వరకు విద్యుత్ పై జీరో బిల్ ఇస్తున్నామని పేర్కొన్నారు.ఆర్టీసీ బస్ లో జీరో టికెట్ మాదిరిగా,జీరో రెంటు బిల్లు ఇస్తున్నామని,గతంలో 500రూపాయలు ఉన్న సిలిండర్ ధరకే,నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అదే ధరకు ప్రజలకు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిద న్నారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు జగిత్యాల డిపో మేనేజర్ సునీత , కోరుట్ల డిపో మేనేజర్ , మెట్పల్లి డిపో మేనేజర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య టెక్నో పాఠశాల లో కమ్యూనికేషన్ స్కిల్స్‌పై కాంపిటీషన్





*జగిత్యాల బ్యూరో డిసెంబర్ 05 ప్రజా జ్యోతి:*

జగిత్యాల పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాల లో కమ్యూనికేషన్ స్కిల్స్‌పై టీచర్స్ కోసం ప్రత్యేక క్విజ్ కాంపిటీషన్ గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న గ్రూప్స్ విధానాన్ని అనుసరించి, టీచర్స్‌ను కింగ్స్, మొగల్స్, సీజర్స్, ప్యారోస్ అనే గ్రూప్స్‌గా విభజించారు.ఒక్క నిమిషంలో ఎక్కువగా సెంటెన్సులు చెప్పడం ఈ పోటీ యొక్క ముఖ్యాంశం. టీచర్లు తమ దక్షతలను ప్రదర్శిస్తూ, గొప్ప కృషిని చేశారు.

***మొదటి స్థానం:మొగల్స్ గ్రూప్సభ్యులు: కిరణ్ జ్యోతి , సాయి శృతి, సుజాత , రోజిన్**
***రెండవ స్థానం:ప్యారోస్ గ్రూప్ సభ్యులు: సాయి చందన , భార్గవి , ప్రణీత , అరుణ**
***మూడవ స్థానం:సీజర్స్ గ్రూప్ సభ్యులు: ప్రదీప్, కృష్ణ ప్రసాద్, కీర్తి, వనిత**
***నాలుగవ స్థానం: కింగ్స్ గ్రూప్ సభ్యులు: దీపిక, శ్వేత, మంగ, అర్చన**

**ఉత్తమ ప్రదర్శన:** ఒక్క నిమిషంలో 49 సెంటెన్సులు చెప్పిన సాయి చందనను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కాంపిటీషన్‌లో తెలుగు టీచర్లు కూడా చక్కటి ప్రతిభను ప్రదర్శించారు. దీపిక, వనిత, సుజాత వంటి టీచర్లు అందరి ప్రశంసలు అందుకున్నారు.పాఠశాల ప్రిన్సిపల్ సచిన్ మరియు ప్రైమరీ ఇన్‌చార్జ్ స్వాతి , అకడమిక్ కో ఆర్డినేటర్ మమత లు అందరికీ అభినందనలు తెలియజేశారు.అనంతరం ప్రిన్సిపల్ సచిన్ మాట్లాడుతూఈ కార్యక్రమం ద్వారా టీచర్ల కమ్యూనికేషన్ స్కిల్స్‌ని మెరుగుపరచడం, వాళ్లలో సృజనాత్మకత పెంపొందించడం ప్రధాన లక్ష్యం అని అన్నారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్ ప్రజాస్వామ్య విరుద్ధం

### మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు

*జమ్మికుంట,డిసెంబర్05,ప్రజాజ్యోతి :*



హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ని హైదరాబాద్ లోని తన నివాసంలో అక్రమ అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం అని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు అన్నారు..జమ్మికుంట పట్టణంలోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అక్రమంగా హుజూరాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ని అరెస్ట్ చేయడమే కాకుండా సంఘీభావం తెలపడానికి వచ్చిన మాజీ మంత్రి సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీశ్ రావు ని అరెస్ట్ చేయడం అన్యాయం అని వారు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన సాగుతుందని ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తప్పిదాలను ప్రశ్నించే ఎమ్మెల్యేలను అక్రమంగా అరెస్టులు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు.. తెలంగాణ టిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫోన్లు టాపింగ్ చేస్తున్నారని ప్రజాస్వామ్య బద్ధంగా పోలీస్ స్టేషన్ కి బుధవారం ఫిర్యాదు ఇవ్వడానికి వెళ్లిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చట్టబద్ధంగా మాట్లాడి పిర్యాదు చేసి వస్తే పోలీసుల తో దురుసుగా మాట్లాడారని కావాలని అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం అని అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను, ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను నెరవేర్చాలని ఎప్పటికప్పుడు వారి వెంటపడి ప్రజలకు న్యాయం చేయాలని చూస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ మంత్రి హరీష్‌రావు ని కుట్రపూరితమైన అరెస్టులు చేస్తూ వారి కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు..ఈ సమావేశంలో సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య,గాజుల భాస్కర్,పాతకాల రమేశ్, నాయకులు మద్ది సంపత్,భోగం వెంకటేష్,వార్డ్ అధ్యక్షులు,కార్యకర్తలు,పాల్గొన్నారు..

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

### –వేలకోట్ల రైతు భరోసా ఏగనామం
### –ఏం ఉద్ధరించారని సంబరాలు విజయోత్సవాలు...?
### –బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

*హుజురాబాద్, డిసెంబర్ 5, ప్రజా జ్యోతి :*




హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆరోపించారు. గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో పోరు బాట సభ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ది అభయ హస్తం కాదని , భస్మాసుర హస్తమని , అధికారంలోకి వచ్చి ఏం ఉద్ధరించిందని సంబరాలు, విజయోత్సవాలు చేసుకుంటుందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ ఏడాది ప్రజాపాలన విఫలమైందని అన్నారు. ఏడాది పాలనపై కాంగ్రెస్ విజయోత్సవాలు సంబరాలు చేసుకోవడానికి సిగ్గుండాలన్నారు. ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకా... 80వేల కోట్లు అప్పులు తెచ్చినందుకా.. అని ఆయన ప్రశ్నించారు.6 గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందని, ఆడబిడ్డలకు రూ.2500 ఇవ్వలేదని తెలిపారు. నిరుద్యోగులకు భృతి 4016, రైతు భరోసా ఎగ్గొట్టి, పేదలకు ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ కోకోల్లల హామీల్లో ఏ వర్గాన్ని ఆదుకున్నదో ముందు సమాధానం చెప్పి విజయోత్సవ వేడుకలు చేసుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. అధికారం కట్టబెట్టినందుకు ప్రజానీకాన్ని ఏడిపిస్తున్నారని, అందలమెక్కి రాష్ట్రాన్ని ఆగం చేస్తున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారన్నారు.కాంగ్రెస్ అధికారం కోసం ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారని, 6 గ్యారెంటీలు, 420 హామీలిచ్చి ఏ ఒక్కటి అమలు చేయకుండా ఏడాది కాలం వెల్లదీసి గొప్పలు చెప్పుకోవడానికి మళ్లీ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ వేడుకలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల్లో గెలుపు ఆరాటం తప్ప మరో ఆలోచన లేకుండా నోటికొచ్చిన హామీ లిచ్చారని, వాటిని నెరవేర్చలేక నేడు కాంగ్రెస్ కుంటిసాకులు చెబుతుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని తెలిసి కూడా , రాష్ట్ర అర్థిక స్థితిగతులపై అవగాహన ఉండి కూడా ఇష్టారాజ్యంగా అడ్డగోలుగా హామీలిచ్చారని, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీల హామీని అమలు చేస్తామని ఏడాదైనా ఏ ఒక్క గ్యారంటీని సక్రమంగా పూర్తి చేయకుండా, మళ్లీ తామేదో చేసినట్లు సంబురాలంటూ ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయలేకపోయిందని ఆరోపించారు. ముఖ్యంగా రైతులకు రైతు భరోసా రూ .7500 ల ను ఎగ్గొట్టిందన్నారు. మహిళలకు నెలకు రూ .2500 ఇస్తామని చెప్పి నేడు ఆ విషయంపై ఊసే ఎత్తడం లేదన్నారు. ఇక విద్యార్థినిలకు, యువతులకు స్కూటీలు ఇస్తామని ఆశ చూపి ఓట్లు దండుకొని ఇప్పుడు ఆ మాట గుర్తు లేనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రూ.500 గ్యాస్ ఇస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ఎంతమందికి ఇస్తుందో చెప్పాలన్నారు. ఉచిత కరెంటు, గ్యాస్ కోసం ఆడబిడ్డలు సంబంధిత కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారని చెప్పారు. ఇక నిరుద్యోగ యువత కోసం నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిమోసం చేశారన్నారు. వృద్ధాప్య ,ఒంటరి మహిళా, వికలాంగుల పింఛన్లను పెంచుతామని మోసం చేసిందన్నారు. అలాగే రైతులను నిలువునా మోసం చేసిందన్నారు. రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేయడంతో పాటు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి..కొంతమందికే రుణమాఫీ చేసిందన్నారు. రుణమాఫీ కాలేదని రైతులు బ్యాంకుల చుట్టు తిరుగుతున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో అన్నిరకాల వడ్లకు రూ.500 బోనస్ అని చెప్పి అధికారంలోకి వచ్చాక సన్నాలకే బోనస్ అంటూ రైతాంగాన్ని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల తరఫున ప్రభుత్వాన్ని బిజెపి ప్రశ్నిస్తూనే ఉంటుందన్నారు. కాంగ్రెస్ నయ వంచన పాలన, మోసంపై ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని, ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అంతకుముందు హుజురాబాద్ నియోజకవర్గం లోని పలు మండలాల మీదుగా భారీ వాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మల రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్, ప్రోగ్రాం కో–కన్వీనర్ పుప్పాల రఘు ,జిల్లా కార్యదర్శి చెన్నమాధవుని నరసింహ రాజు, జిల్లా అధికార ప్రతినిధి మాసాడి ముత్యం రావు, హుజూరాబాద్ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు , జిల్లా అధికార ప్రతినిధి శోభన్ బాబు ,మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, హుజురాబాద్ పట్టణ కౌన్సిలర్లు పైల వెంకటరెడ్డి, నల్ల సుమన్ నియోజకవర్గ బీజేపీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, జమ్మికుంట మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, వీణవంక మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, ఇల్లంతకుంట మండల అధ్యకులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డిలతో పాటు యాంసాని శశిధర్, పోతుల సంజీవ్, తూర్పాటి రాజు, వోడ్నాల విజయ్, రావుల వేణు, వోడ్నాల చంద్రిక, , తిప్పబత్తిని రాజు, గంట సంపత్, పాడారి కొమరయ్య, నరాల రాజశేఖర్, మోతే తిరుపతి, యాళ్ల సంజీవరెడ్డి, మధిర రమేష్, చంద్రిక, కుసుమ సమ్మయ్య, తల్లపెల్లి దేవేంద్ర, ఆవుల సదయ్య, హరీష్, వినయ్, క్యాస వెంకటేష్, కొండల్ రెడ్డి, మాజీ సర్పంచులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ కమిటీ సెక్రెటరీగా రాకేష్ రెడ్డి



*హుజురాబాద్, డిసెంబర్ 5, ప్రజా జ్యోతి :*

హుజూరాబాద్ మున్సిపల్ పరిధి దమ్మక్కపేట గ్రామానికి చెందిన మునిగంటి రాకేష్ రెడ్డి హుజూరాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కమిటీ సెక్రెటరీగా నియామకమయ్యారు. ఇటీవల తెలంగాణ యువజన కాంగ్రెస్ కమిటీని యామకానికి ఎన్నికలు నిర్వహించారు. హుజూరాబాద్ నియోజకవర్గ అధ్యక్షులుగా చల్లూరి రాహుల్, ఇతర కమిటీ సభ్యులు నియామకమైనట్టు యూత్ కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. నన్ను గెలిపించిన యువకులకు కృతజ్ఞుడిగా ఉంటానని అన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపా రు. యువత సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని రాకేష్ రెడ్డి అన్నారు.

# వేణును అభినందించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి

★ భవిష్యత్తులో మారేంతో ఎత్తుకు ఎదగాలని వేణుకు పిలుపు...



*చిగురుమామిడి డిసెంబర్ 05(ప్రజాజ్యోతి )*

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికలలో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం అధ్యక్షుడిగా బోయిని వేణుగోపాల్ గెలుపొందిన సందర్భంగా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్, చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డిని బోయిని వేణు కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. వేణుకు తిరుపతి రెడ్డి శాలువా కప్పి సన్మానం చేసి అభినందిస్తూ స్వీటు తినిపించారు. ఇలాగే కాంగ్రెస్ పార్టీలో భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు ఇంకా అధిరోహించాలని హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎండి కుత్బుద్దిన్, యువజన నాయకులు వరుకొలు సంతోష్ , గొట్టె రఘు బాబు, జిల్లాల రమేష్, మండల నాయకులు కవ్వంపల్లి సంజీవ్, నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా రాచపల్లి సాగర్



*జమ్మికుంట, డిసెంబర్05, ప్రజాజ్యోతి:*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 2 నెలల క్రితం ఆన్‌లైన్ ద్వారా యూత్ కాంగ్రెస్ నాయకుల ఎన్నికలు నిర్వహించారు.. అందులో భాగంగా జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన రాచపల్లి సాగర్ యువనేత యూత్ కాంగ్రెస్‌లో కీలకంగా వ్యవహరించగా, మండల ఉపాధ్యక్షుడిగా బుధవారం ఎన్నికయ్యారు... ఈ సందర్భంగా పోటీలో తనకు మద్దతు తెలిపి తనను ఉపాధ్యక్షుడిగా గెలిపించిన ప్రతి ఒక్కరికీ, కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఉచిత కంటి ఆపరేషన్లు

*జగిత్యాల టౌన్ డిసెంబర్ 05 ప్రజా జ్యోతి:*

జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యం లో జగిత్యాల నియోజకవర్గనికి చెందిన నిరుపేదలు 15మంది కి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి, ఉచిత కంటి అద్దాలు, మందులు పంపిణి చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారు. ఈ కార్యక్రమంలో డా. విజయ్, నాయకులు చేట్ పల్లి సుధాకర్, బొడ్డు దామోదర్, శ్రీనివాస్ రావు, శ్రీరామ్ బిక్షపతి, మహిపాల్ రెడ్డి, మారుతి, గంగ నీలయ్య, చంద్ర మౌళి, మల్లేశం, బుచ్చిరాజం, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ బలోపేతం, సంక్షేమ పథకాల ప్రచారంలో యూత్ కాంగ్రెస్ దే కీలక పాత్ర

## స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెసు కీలకపాత్ర పోషించాలి

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## పార్టీ బలోపేతానికి యూత్ నాయకులు కృషిచేయాలి

## యూత్ కాంగ్రెస్ నాయకులకు విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిల పిలుపు





*జగిత్యాల బ్యూరో డిసెంబర్ 05 ప్రజా జ్యోతి:*

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత యూత్ కాంగ్రెసు నాయకులదేనని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి, కాంగ్రెసు సీనియర్ నేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిలు అన్నారు. గురువారం జగిత్యాల ఇందిరభవన్ లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్. తాటిపర్తి వినూత్న రెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు బీరం రాజేష్, జగిత్యాల అసెంబ్లీ అధ్యక్షులు నల్ల స్వామిరెడ్డి, జగిత్యాల పట్టణ అధ్యక్షులు తాటిపర్తి పరిక్షిత్ రెడ్డి, తదితరులు యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించగా వారిని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నాయకులు సమన్వయంతో పని చేసి పార్టీ పటిష్ఠతకు పాటుపడాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో యూత్ కాంగ్రెస్ ప్రధాన పాత్ర పోషించాలని సూచించారు. అర్హులైన పేదవారికి అప్ ద్వారా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని యువజన నాయకులకు లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి లు పిలుపునిచ్చారు. దేశంలోనే ఏ రాజకీయ పార్టీ రైతాంగానికి ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయలేదని చెబుతూ ఆనాడు సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ చైర్ పర్సన్ గా నిర్ణయం తీసుకొని దేశంలో రైతాంగానికి లక్ష రూపాయలు ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. మళ్లీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేశారని అన్నారు తెలంగాణలో అమలవుతున్న పథకాలు ఇతర రాష్ట్రాలలో బిజెపి కానీ ఇతర ఏ పార్టీ కూడా అమలు చేయడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను అమలుచేస్తూ ప్రజల విశ్వాసాన్ని చురగొంతున్నదని లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి తాటిపర్తి శోభారాణి, నాయకులు గాజంగి నందయ్య, చరిష్మా రెడ్డి, బండ శంకర్, నక్క జీవన్, రఘువీర్ గౌడ్, గుండా మధు, ఎన్నం మదూకర్ రెడ్డి, కొండ్ర రామచంద్రారెడ్డి, కృష్ణహరి, జితేందర్ యాదవ్, బేతి శంకర్ రెడ్డి, వేముల సుభాష్, మహేందర్ రెడ్డి, సుభాష్, పిప్పరి అనిత, నాగిరెడ్డి రజిత తదితరులు పాల్గొన్నారు.

# నేడు సుబ్రహ్మణ్య షష్ఠి

## అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

*పంజాగిత్యాల టౌన్ డిసెంబర్05 ప్రజా జ్యోతి;*

జగిత్యాల పట్టణంలో ఉన్న శ్రీ సుబ్రమణ్యస్వామి వారి ఆలయంలో ఘనంగా ఉత్సవాలకు ఏర్పాటు చేశారు ఈ విషయాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ రేపు శనివారం మార్గశిరమాసం మొదటి శనివారం సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి చాలా విశేషమైన రోజు ఆ సుబ్రహ్మణ్యం స్వామి దేవాలయం సందర్శించి సుబ్రహ్మణ్య స్వామి వారిని అరాదించండి అన్ని శుభాలు కలుగుతాయి అని తెలిపారు. సర్పశాప (నాగ దోష) వివరణ అకారణంగా ఇంట్లోగానీ, పొలాల్లోగానీ దేవతా సర్పములను చంపడం. చంపిన వాటికి దహన సంస్కారం చేయక పోవడం వలన సర్పదోషం కలుగుతుంది. పిల్లకు చెవిటితనం కలుగుతుంది. జీవితంలో చాలా ఒడిదుడుకులు ఎదుర్కొంటారు. వృత్తి – ఉద్యోగ – వ్యాపారములలో నష్టములు కలుగుతాయి. కాలసర్ప దోషం ఉంటే ఉన్న వారి వంశ అభివృద్ధి లేకుండా చేస్తుంది అలాంటి వారు సుబ్రహ్మణ్య స్వామి ఆరాధన చేస్తే తప్పక పరిహారం లభిస్తుందికుజడు జాతకంలో సరైన స్థితి జాతక చక్రంలో లేకపోతే కుజుని స్థితి సరిగా లేకపోవుట వలన ప్రాప్తించు దోషాలు. వివాహం కాకపోవుట, ఆలస్యమగుట, సంతానం లేకపోవుట, పిల్లలకు విద్యా–బుద్ధులు కలుగకపోవుట. దంపతుల మధ్య సఖ్యత లేకపోవుట. జరుగుతుం దిఏవైనా గ్రహ దోషాలు ఉంటే ఈ రోజు సుబ్రహ్మణ్య స్వామిని ఆరాధించలిమన తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయాలు రెండే రెండు వున్నాయి ఒకటి రాష్ట్ర రాజధాని లో స్కంద గిరి ఆలయం మరొకటి మన జగిత్యాల పట్టణంలో వెలిసి ఉన్న సుబ్రహ్మణ్యస్వామి ఆలయం ఒకటి ఈ ఆలయంలో రాష్ట్ర నలు మూల నుండి మరియు పొరుగు రాష్ట్రాల లోనుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి కి ప్రతి మంగళవారం అభిషేకం లు నిర్వహించుకోవడం ఇక్కడ ఆనవాయితీ



# "ప్రజా పాలన విజయోత్సవాల పేరిట ప్రజల సొమ్ము దుర్వినియోగం"

## ఏకకాలంలో రైతుల రెండు లక్షల రుణమాఫీ చేశారా...?""

## ప్రతి పేద మహిళలకు రూపాయలు 2500 ఇచ్చారా...?"






*జగిత్యాల టౌన్ డిసెంబర్ 05 ప్రజా జ్యోతి:"*

ప్రతి నియోజకవర్గంలో ఒక స్టడీ సర్కిల్ సెంటర్ ను ఏర్పాటు చేస్తానని చెప్పారు మరి జగిత్యాల నియోజకవర్గంలో ఎక్కడ ఏర్పాటు చేశారని ఇక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి" భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు గురువారం జగిత్యాల్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ సంవత్సర పాలన వైఫల్యాలను ప్రజలకు తెలియజేసే విధంగా స్థానిక జగిత్యాల పట్టణంలోని మంచి నీళ్ల బావి చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన పబ్లిక్ మీటింగ్లో ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మీటింగ్ ఇంచార్జ్ నలువాల తిరుపతి, కో–ఇంచార్జ్ కల్లెడ ధర్మపురి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ, జిల్లా ఆఫీస్ బేరర్ జుంబార్తి దివాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఆముదరాజు, సిరికొండ రాజన్న, బీర్పూర్ మండల అధ్యక్షులు ఆడెపు నర్సయ్య, అర్బన్ మండల అధ్యక్షులు రాంరెడ్డి, జిల్లా కోశాధికారి సుంకేట దశరథ్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రెంటం జగదీష్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, దీటి వెంకటేష్ మరియు జిల్లా మండల పదాధికారులు నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## ప్రజా జ్యోతికి స్పందన

# జాతిపిత గాంధీ విగ్రహానికి కట్టే చేయి అమర్చిన అధికారులు


ప్రజాజ్యోతి
05 Dec 2024 - Page 6
జాతి పీత గాంధీ తాత కు అవమానం
పట్టించుకోని సంబంధిత అధికారులు
జగిత్యాల అర్బన్ డిసెంబర్ 4 ప్రజా జ్యోతి:
...ంది సీక్కు బావి వద్ద గల గాంధీ తాత విగ్రహం చెయ్యి ...రిగి కట్టే లేకుండా వున్న అధికారులు ఏమాత్రం పట్టిం...కోవడం. గతకొంతకాలంగా గాంధీ తాత చేతకు కర్ర ...కుండానే ఉన్నప్పటికీ చెయ్యి గుర్తు తెలియని వ్యక్తులు, ...ప్పటికైనా ...అధికారుల స్పందించి జాతిపిత గాం... మనకి చేతిలో కర్ర చెయ్యి బాగు చేయించాలని ...రుతున్నారు.



**జగిత్యాల అర్బన్ డిసెంబర్ 05 ప్రజా జ్యోతి:**

ప్రజా జ్యోతి లో ప్రచురితమైన వార్తకు స్పందన★జాతి పితకు అవమానం అనే అవమానం అనే కథనం ప్రజాజ్యోతి దినపత్రికలో ఈనెల 4న ప్రచురితం కావడంతో అధికారుల స్పందించి జాతిపిత గాంధీ విగ్రహాన్ని సరి చేశారు. ఒకరోజులోనే అధికారులు స్పందించి గాంధి విగ్రహన్నికి చెయ్యి కట్టెను అమర్చారు. జాతిపిత గాంధీతాత విగ్రహానికి కట్టే చేయి అమర్చడంతో పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# మిషన్ భగీరథ నీరు వృధా

### పలిగిన పైపులు రోడ్డు పై వరద నీరు



**జగిత్యాల అర్బన్ డిసెంబర్ 05 ప్రజా జ్యోతి:**

జగిత్యాల పట్టణంలోని నిజాంబాద్ రోడ్డు లో గల నటరాజ్ థియేటర్ చౌరస్తా కొత్త బస్టాండు హౌటు గెట్ ప్రాంతాలలో భగీరథ పైప్ లైన్ పగిలి వృధాగా రోడ్ పై నీరు వెళుతున్నాయి అని ప్రజలు వాపోతున్నారు భగీరథ పైపులు పగిలి నెల రోజుల కు పైగా వృధాగా పోతున్నాయి అని ప్రజలు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే పైపులను సరిచేసి నీరు వృధా పోకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పర్లపల్లి నాగరాజు ఎన్నిక

**జమ్మికుంట, డిసెంబర్05,ప్రజాజ్యోతి:**



యువజన కాంగ్రెస్ ఎన్నికలలో జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన పర్లపల్లి నాగరాజు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు..ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ విద్యార్థి నేతగా ఎంతోమంది విద్యార్థుల సమస్యల పట్ల కొట్లాడి పరిష్కరింపజేసిన నన్ను నమ్మి యువజన కాంగ్రెస్ ఎన్నికలలో సైతం నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ ఎన్నికలలో తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన యువతకు కాంగ్రెస్ పార్టీ ఎన్ ఎస్ యూ ఐ నాయకులకు కార్యకర్తలకు వివిధ కుల సంఘాల పెద్దలకు విద్యార్థి సంఘాల నాయకులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ ఎన్నికతో తనకు ఉన్న బాధ్యత మరింత పెరిగిందని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడడంతో యువతకు పెద్దపీట వేస్తుందని యువతి యువకుల సమస్యల పరిష్కారం కోసం ముందుండి పనిచేస్తానని ఎవరికి ఏ అవసరం వచ్చినా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ పార్టీ

### అక్రమ అరెస్టులు సరికాదు

### రైతాంగాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**జగిత్యాల బ్యూరో డిసెంబర్ 05 ప్రజా జ్యోతి:**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఇప్పటికి నెరవేర్చకపోవడం సరికాదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారుజిల్లా కేంద్రం లోని జిల్లా బీ ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఆర్ యస్ పార్టీ ప్రజాప్రతినిధుల అక్రమ అరెస్ట్ లను ఖండించిన మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ జిల్లా బి ఆర్ యస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాజీ జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ★...భారతదేశంలో 1978 లో ఇందిర గాంధీ హయాంలో ఎమర్జెన్సీ ఉన్నట్టు ఇప్పుడు తెలంగాలో ఎమర్జెన్సీ తలపిస్తున్నదని...మాట్లాడితే అరెస్ట్ లు, జుట మాటలు... ప్రజలను నమ్మిస్తూన్నాడు...ఇచ్చిన హామీలు నెరవేర్చాలని...ప్రతిపక్ష పార్టీ గా ప్రజలకు అండగా ఉంటాం.. రేవంతరెడ్డి కి ఊహించని పదవి వచ్చిందని.. పిచ్చి మాటలు బంద్ చేయాలనీ, ఇచ్చిన హామీలు అమలు చేసి మంచి పాలన అందించాలని హితవు పలికారు..హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్లైంట్ ఇస్తే ఎ సి పి,సీఐ, ఫిర్యాదు తీసుకోకపోవడం... తిరిగి కౌశిక్ రెడ్డి పై కేసు పెట్టడం, మాజీమంత్రి హరీష్ రావు గారిపై మరియు జగదీశ్వర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే ల పై అక్రమ కేసులు పెట్టడాన్ని జగిత్యాల జిల్లా బి ఆర్ యస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం...మాజీమంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ–...తెలంగాణ లో పోలీస్ రాజ్యాంగం నడుస్తుంది..కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా, మౌళిక సదుపాయల కల్పన... మంచి పరిపాలన అందించారని... ఫ్రెండ్లీ పోలీస్ విధానం స్నేహపూర్వక వాతావరణం వుండేదాని... ఇప్పుడు పోలీస్ లను ముందు పెట్టుకొని..అక్రమ అరెస్ట్ లు...నాయకుల పర్మిషన్ లేకుండా పోలీస్‌లు వ్యవహరించే పరిస్థితి లేదు.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విషయంలో ఫిర్యాదు చేయడానికి వస్తే తన మీదే కేస్ పెట్టడం... ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్రమ కేసులు పెడుతున్నారని..రీష్ రావు గారిపై అక్రమ కేసులు, కేటీఆర్ గారిపై కేసులు పెట్టాలని చూస్తురు... రక్షణ, శాంతి భద్రతాలను కాపాడాల్సిన పోలీస్ వ్యవస్థను అక్రమ అరెస్ట్ ల పట్ల హెచ్చరిస్తున్నాం..మేము హామీలు నెరవేర్చాలని అడగటం తప్పా...ప్రభుత్వాన్ని ప్రశ్నించవద్దా... ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారు... గురుకుల పాఠశాల విద్యార్థుల భోజనం విషయంలో విద్యార్థులు ఆందోళన చేపడితే..దీని వెనుక బి ఆర్ యస్ హస్తం ఉందనడం..మద్దతుగా గురుకుల లకు వెళితే అరెస్ట్ లు... ప్రభుత్వం... ప్రజలకు జవాబుదారితనం ఉండాలి..రైతురుణమాఫీ, రైతు భరోసా గురుంచి రైతులు ప్రశ్నిస్తున్నారని.. గురుకుల విద్యార్థులు ప్రశ్నిస్తున్నారని...మంచి పరిపాలన అందించి.. ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ... అక్రమ అరెస్ట్ లను తీవ్రంగా ఖండించారు...దావ వసంత సురేష్ గారు మాట్లాడుతూ★ప్రజాపాలన అని చెప్పి.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన చేస్తున్నారని..గురుకుల విద్యార్థులకు సరిగ్గా అన్నం పెట్టని మీరు విజయోత్సవాలు దేనికి చేసుకుంటురు.. ఆడవాళ్లను కోటీశ్వర్లు చేస్తామంటున్నారు.. ముందు కళ్యాణలక్ష్మి తులం బంగారం, విద్యార్థినిలకు స్కూటీ... ఇవ్వాలని ఏద్దేవా చేశారు.. మాజీ మంత్రి హరీష్ రావు గారు ,ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గార్ల అక్రమ అరెస్ట్ లను ఖండించారు.. ఇచ్చిన హామీలు నెరవేర్చి మంచి పాలన అందించాలని తెలిపారు..ఈ కార్యక్రమం లో హరిచరణ్ రావు, లోక బాపు రెడ్డి, గోస్కుల జలంధర్, మాధవ రావు, వొళ్లెం మల్లేశం, గంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# టీఎన్జీవో నూతన కార్యవర్గం





**కోరుట్ల డిసెంబర్ 05 ప్రజాజ్యోతి**

జగిత్యాల జిల్లా టీఎన్జీవో నూతన కార్యవర్గం ఎన్నిక రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని ,ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు ఏకగ్రీవంగా కోరుట్ల కు చెందిన మహిముద్ అసోసియేట్ జిల్లా అధ్యక్షులు గా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గా నాగేందర్ రెడ్డి సెక్రటరీగా అమరేందర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతి ఒక్క క్రీడాకారుడు

# సీఎం కప్ టోర్నమెంట్ లో పాల్గొనండి

### డిసెంబర్7,8తేదీల్లో గ్రామ స్థాయిలో పోటీలు

### ఇల్లందకుంట ఎంపీడీఓ పుల్లయ్య

**ఇల్లందకుంట,డిసెంబర్05,ప్రజాజ్యోతి:**



ప్రతి ఒక్క క్రీడాకారుడు,యువత సీఎం కప్ టోర్నమెంట్ లో పాల్గొనాలని ఇల్లందకుంట ఎంపీడీఓ పుల్లయ్య పిలుపునిచ్చారు.. గురువారం ఇల్లందకుంట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు,పి ఈ టిలకు,మండల విద్యాధికారి.ఇతర అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని క్రీడాకారులు, యువతి యువకులు https:// cmcup2024.telangana.gov.in సైట్ లో ఎన్రోల్ అయిన వారు మాత్రమే సీఎం కప్ పోటీల్లో పాల్గొన్నందుకు అర్హులని అన్నారు..డిసెంబర్ 7,8 తేదీల్లో గ్రామ స్థాయిలో పోటీలు ఉంటాయని అన్నారు..గ్రామంలోని ప్రతి ఒక్క క్రీడా కారులు యువత మరియు పాఠశాల, కళాశాలల విద్యార్థులు ఇందులో మొబైల్ నంబర్ ద్వారా ఎన్రోల్మెంట్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు..గ్రామపంచాయతీలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,పిఈటీలతో సమన్వయం చేసుకోవాలని అన్నారు.